



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
నిజామాబాద్
ఆదివారం 12 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

## జాతీయ యువజన ఉత్సవాల తెలుగు రాష్ట్రాల ప్రతినిధిగా
# ఉమ్మడి జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్





**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** భారత ప్రభుత్వము ప్రతి సంవత్సరము జనవరి 12 స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ యువజన ఉత్సవాలలో భాగంగా ఈ సంవత్సరం ఉత్సవాలు దేశ రాజధాని ఢిల్లీలో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరుకానున్నారు, జాతీయ యువజన ఉత్సవాలలో పాల్గొనడం కోసము అన్ని రాష్ట్రాల నుంచి వివిధ పోటీల ద్వారా ఎంపిక చేయబడ్డ యువతి యువకులకు ఆహ్వానం అందించారు. అందులో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎంపిక చేయబడ్డ యువతి యువకులకు ఇన్చార్జిగా నిజామాబాద్ జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్ నియమితులయ్యారు. తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల నుంచి ఎంపిక చేయబడ్డ యువతి యువకుల బృందం శైలి బెల్లాల్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి మరియు కె రామ్మోహన్ నాయుడు తో విడివిడిగా సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన బృందానికి రామ్మోహన్ నాయుడు, తెలంగాణ నుంచి వచ్చిన బృందానికి జి కిషన్ రెడ్డి స్వాగత విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువతి యువకులతో కేంద్ర మంత్రులు తమ తమ ప్రాంతాలలోని విశేషాల గురించి అడిగి తెలుసుకున్నారని మరియు కేంద్ర ప్రభుత్వము యువత కోసం ఇస్తున్న పథకాల గురించి భవిష్యత్తులో ప్రభుత్వము యువత కోసం చేయబోతున్న కార్యక్రమాల గురించి వివరించినట్టు తెలిపారు. నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లాలో యువతి యువకుల కోసం కేంద్ర భారత ప్రభుత్వం యొక్క నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థ ను నెలకొల్పాలని తద్వారా ఉమ్మడి జిల్లా యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆ దిశగా చొరవ తీసుకొని శిక్షణ సంస్థను కేటాయిస్తే దాని పూర్తి నిర్వహణ బాధ్యతను తాము తీసుకుంటామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో విన్నవించినట్టు



జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్ తెలిపారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో పౌర విమానాయన శాఖ యొక్క ఉద్యోగ ఉపాధి కల్పన విషయంలో అవసరమయ్యే శిక్షణ కేంద్రాలను విమానయాన శాఖలో ఉండే ఉద్యోగ అవకాశాలను గుర్తించి తది అనుగుణంగా నైపుణ్య అభివృద్ధి కలిగించడం కోసము తమ జిల్లాలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని విన్నవించినట్టు తెలిపారు. ఇద్దరు కేంద్ర మంత్రులు తమ వినతికి సానుకూలంగా స్పందించి తప్పకుండా ఆ విషయం పట్ల ఆలోచిస్తామని సంబంధిత మంత్రిత్వ శాఖతో చర్చించి నైపుణ్య అభివృద్ధి కేంద్రం యొక్క ఏర్పాటు గురించి చొరవ తీసుకుంటామని తెలిపినట్టు తెలిపారు. రెండు రాష్ట్రాల యువతి యువకులకు నేతృత్వం వహించే అవకాశం రావడం ఇన్చార్జిగా రెండు రాష్ట్రాల యొక్క



ప్రతినిధిగా జాతీయ యువజన ఉత్సవాలలో పాల్గొనడం ఒక గొప్ప అనుభూతిగా ఉందని తనను నమ్మి ఈ అవకాశాన్ని కల్పించిన యువజన మంత్రిత్వ శాఖకు ధన్యవాదాలు తెలుపుతున్నట్టు ఈ సందర్భంగా శైలి బెల్లాల్ తెలిపారు

## వడ్డె ఓబన్న ధైర్య సాహసాలు అనన్యసామాన్యం

### జయంతి వేడుకల్లో వక్తలు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, జనవరి 11 : స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని వక్తలు కీర్తించారు. ఆ మహనీయుని స్మరిస్తూ, అధికారికంగా జయంతిని నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. వడ్డె ఓబన్న జయంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శనివారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా



## గ్రామ, వార్డు సభల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు

### అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, జనవరి 11 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి ఈ నెల 21 నుండి 24 వరకు పంచాయతీల పరిధిలో గ్రామ సభలను, మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి పై పథకాలను





# వడ్డె ఓబన్న ధైర్య సాహసాలు అనన్యసామాన్యం

## - జయంతి వేడుకల్లో వక్తలు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**
నిజామాబాద్, జనవరి 11 : స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని వక్తలు కీర్తించారు. ఆ మహనీయుని స్మరిస్తూ, అధికారికంగా జయంతిని నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. వడ్డె ఓబన్న జయంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శనివారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వడ్డె ఓబన్న చిత్రపటానికి అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. రేనాడు ప్రాంతంలో జన్మించిన ఓబన్న ఆనాడు బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ.సీ సంక్షేమ శాఖ అధికారిణి స్రవంతి, ఆయా సంఘాల ప్రతినిధులు దండి వెంకట్, పి.వెంకటేష్, నగేష్, శంకర్, బుస్స ఆంజనేయులు, ఎం.రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.











# గ్రామ, వార్డు సభల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు


## - అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**
నిజామాబాద్, జనవరి 11 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి ఈ నెల 21 నుండి 24 వరకు పంచాయతీల పరిధిలో గ్రామ సభలను, మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి పై పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో, చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ శనివారం జూమ్ మీటింగ్ ద్వారా దిశానిర్దేశం చేశారు. రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లను కలుపుకొని ప్రతి యేటా ఎకరానికి రూ . 12,000 చొప్పున నేరుగా వారి ఖాతాలలో నగదు జమ చేయనుందని తెలిపారు. భూభారతి(ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా రైతు భరోసా పథకం కింద అర్హులైన వారిని గుర్తించాలని సూచించారు. క్షేత్రస్థాయి



సందర్శన జరిపి భూమి వ్యవసాయానికి యోగ్యమైనదా? కాదా? అన్నది నిర్ధారించాలని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, అలాగే గ్రామస్థాయిలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రెవెన్యూ అధికారులతో కమిటీలను నియమించుకుని విలేజ్ మ్యాప్, గూగుల్ మ్యాప్ ఆధారంగా వ్యవసాయ యోగ్యమైన భూములను నిర్ధారించాలని కలెక్టర్ సూచించారు. ఈనెల 20వ తేదీ లోపు క్షేత్రస్థాయి సందర్శన ప్రక్రియను పూర్తి చేయాలని గడువు విధించారు. 21 నుండి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వివరాలను వెల్లడిస్తూ, గ్రామ సభ ఆమోదం పొందిన మీదట సంబంధిత పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలన్నారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సాలీనా 12 వేల రూపాయలు అందించేందుకు ఉద్దేశించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు. 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పనులు చేసిన వ్యవసాయ కూలీ కుటుంబాలు ఆత్మీయ భరోసా పథకానికి అర్హులని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారుల గుర్తింపులో ఎంపీడీవోలు, ఏపీవోలు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డులు జారీ చేసే విషయంలోనూ క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి తలసరి ఆదాయం, భూమి కలిగి ఉన్న కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను అందించడమే కాకుండా, పాత కార్డులలో మార్పులు చేర్పులను సైతం చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. అయితే ఎక్కడ కూడా డూప్లికేట్, డబుల్ రేషన్ కార్డులు జారీ కాకుండా పకడ్బందీ పరిశీలన చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి కూడా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని అన్నారు. గ్రామ సభలలో ఇందిరమ్మ కమిటీల ప్రతినిధులు పాల్గొనేలా చూడాలన్నారు. విమర్శలకు ఆస్కారం లేకుండా అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా చొరవ చూపాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను, గ్రామ సభలను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి సందర్భంగా సేకరించిన వివరాలను, గ్రామ సభలో చేసిన తీర్మానాలను జాగ్రత్తగా






భద్రపరచాలని సూచించారు. గ్రామసభల నిర్వహణకు కనీసం రెండు రోజుల ముందే సంబంధిత గ్రామాలు, వార్డుల ప్రజలకు ముందస్తుగా సమాచారం తెలియజేయాలని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులకు తావు లేకుండా గ్రామసభలు సాఫీగా జరిగేలా. చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు